క్లుప్తంగా

నేడు ముగ్గుల పోటీలు

'సాక్షి', జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

వనస్థలిపురం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 5న 'సాక్షి', జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి తెలిపారు. వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని ఛత్రపతి శివాజీ గ్రౌండ్‌లో (నాగార్జున పాఠశాల ఎదురుగా) ఆదివారం ఉదయం 9.30 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు మెటీరియల్ తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్: 97053 47239, 97053 47248లలో సంప్రదించాలని కోరారు.

కేలండర్ ఆవిష్కరణ



చర్చి కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: మూసారంబాగ్ క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చి ఫౌండర్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంఎస్ ప్రభుచరణ్, పాస్టర్ వన్య ఇమ్మాన్యుయేల్ చర్చి సభ్యులతో కలిసి పంజేషాహలోని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల క్యాంపు కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేలండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వారు బలాలను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్మస్ ప్రేమవిందు



వడ్డిస్తున్న సాల్మన్, లూకానందరావు

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో శనివారం ప్రత్యేక ప్రార్థన కూడిక నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ బోడ సాల్మన్ బైబిల్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలను అనుసరిస్తూ ఆత్మీయంగా ఎదగాలన్నారు. పాస్టర్ శాంతకుమార్ ప్రార్థనలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ క్రిస్మస్ లవ్ ఫీస్ట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చర్చి కమిటీ అధ్యక్షుడు లూకానందరావు, కార్యదర్శి వినోద్ బచ్చు, కోశాధికారి ఇందర్‌జీ, ఎడిఫస్ చైర్మన్ ప్రసాద్, రాణి ప్రమీలా పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



మహేష్‌గౌడ్‌ను కలిసిన కేఎల్ఆర్, భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: కొత్త సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి శనివారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సువాసిని పూజ వాయిదా

నాగోలు: ఈ నెల 6 సోమవారం బీబీనగర్, మగ్దుంపల్లి, భైరవపురిలో రెండువేల మంది మహిళలకు జరగవలసిన సువాసిని పూజ వాయిదా వేసినట్లు కుర్తాళ పీఠ తెలంగాణ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కుర్తాళ శ్రీసిద్దేశ్వరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ సిద్దేశ్వరానందభారతి మహాస్వామి వారి దివ్య సమక్షంలో తిరుపతి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి ఆధ్వర్యంలో ఈ పూజ జరగాల్సి ఉంది. జగద్గురు అనారోగ్య కారణాల దృష్ట్యా పూజను వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాకు సెల్ 79979 90023 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విక్టోరియా మెమోరియల్ స్టేషన్ పేరు మార్చాలి

దిల్‌సుఖ్‌నగర్: కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ స్టేషన్ పేరును అష్టలక్ష్మి దేవాలయం స్టేషన్ అని మార్పు చేయాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతన శశిధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వర్‌రావు, దిల్‌సుఖ్‌నగర్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి సుధాకర్ శనివారం మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేటలో మెట్రో స్టేషన్ మెట్లు సరిగ్గా అష్టలక్ష్మీ దేవాలయం ప్రధాన దారి వద్దనే ఉన్నాయని, అష్టలక్ష్మీ దేవాలయం పేరు మెట్రో స్టేషన్‌కు పెడితే దేవాలయానికి నేరుగా మెట్రోరైలు ఉందనే సమాచారం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు తెలుస్తుందని అన్నారు.

అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

మలక్‌పేట: అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని, లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకలు శనివారం ప్రభుత్వ అంధుల వసతిగృహం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూసారంబాగ్ బీకే ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలు ప్రారంభించి కేక్ కట్ చేశారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గొడిశాల బక్కయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంధులకు ప్రభుత్వ సహకారం అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కార్పొరేటర్ అరుణ, డాక్టర్ కిషోర్‌కుమార్, సంతోష్‌కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కోదండరాం, బక్కయ్య తదితరులు



బాలికలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి

చిరస్మరణీయుడు బ్రెయిలీ

సైదాబాద్: అంధులకు ప్రత్యేక లిపిని కనుగొని వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయుడని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి పురస్కరించుకొని బీబ్లాక్ క్వార్టర్స్ లోని అంధ బాలికల పాఠశాల, వసతిగృహంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ మాట్లాడారు. విద్యాశాఖ అధికారులతో కలిసి పలువురు అంధ బాలికలకు బహుమతులు, స్టడీ కిట్స్ అందజేశారు. వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రాధాకృష్ణ, సత్యనారాయణరావు, వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

అంధుల అక్షర ప్రధాత బ్రెయిలీ

చాదర్‌ఘాట్: లూయిస్ బ్రెయిలీ అంధుల అక్షర ప్రధాత అని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వీరయ్య, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభారాణి, సంస్థ కార్యదర్శి అనితా రామచంద్రన్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ ముఖ్యఅతిథులుగా విచ్చేసి లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు నిధులను కేటాయించినట్లు చెప్పారు. త్వరలో దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురు దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏడీ రాజేందర్‌రెడ్డి, గంగారాం, చందన సుప్రియ పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ముత్తినేని వీరయ్య

అభివృద్ధి పనుల ప్రారంభం

మలక్‌పేట: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్‌లో రూ.1.80 కోట్లతో చేపట్టనున్న పల్టాన్ క్రాస్‌రోడ్ వీఆర్ రెసిడెన్సీ దయానగర్ కాలనీలో సీసీ రోడ్లు, గీతా రెసిడెన్సీ వద్ద న్యూ సీసీ బాక్స్ డ్రైన్, అమీన్ కాలనీలో సీసీ రోడ్డు, బాకర్‌బాగ్ కమ్యూనిటీ హాల్ ఫస్ట్‌ఫ్లోర్, హాజీ సర్వీస్ సెంటర్ రోడ్డు లైన్‌లో న్యూ కమ్యూనిటీహాల్ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్; విద్యుత్ శాఖ అధికారులు, మజ్లిస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వడ్డెరబస్తీలో...

మూసారంబాగ్ డివిజన్ వడ్డెరబస్తీలో ఎమ్మెల్యే బలాల పర్యటించారు. బస్తీ నాయకులు వల్లెపు నర్సింగ్‌రావు, బాలరాజు, భాస్కర్, సదానంద్, పరమేష్ స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి, డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

దిల్‌సుఖ్‌నగర్‌లో...

దిల్‌సుఖ్‌నగర్ రిలయన్స్ డిజిటల్ ఎదురుగా ఉన్న స్ట్రీట్ వెండర్స్ ఎమ్మెల్యే బలాలను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు.ఎమ్మెల్యే శనివారం జీహెచ్ఎంసీ డీసీ జయంత్, ట్రాఫిక్ పోలీసులు, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి ఫుట్‌పాత్ పరిశీలించారు. ఫుత్‌పాత్ సబ్ వే వైపు ఆరున్నర ఫీట్ల వరకు మార్కు చేసి స్ట్రీట్ వెండర్స్‌కు కేటాయించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని స్ట్రీట్ వెండర్స్‌కు సూచించారు.

శుభాకాంక్షలు



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న జ్ఞానేశ్వర్

దిల్‌సుఖ్‌నగర్: నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు జ్ఞానేశ్వర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.11, వంకాయ రూ.23, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.13, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.28, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.35, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.23, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.37, మునగ రూ.125, చిలుకడ దుంప రూ.60, బీట్‌రూట్ రూ.33, కీర రూ.18, బీన్స్ 45, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు బ్రెయిన్‌డెడ్

హస్తినాపురం: బైకుపై వెళుతున్న యువకుడు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు... వరంగల్ జిల్లా రేగొండ మండలానికి చెందిన బి.సాయిచరణ్(28) గత నెల 30వ తేదీ రాత్రి ఎల్‌బీనగర్ వైపు నుంచి బీఎన్‌రెడ్డి నగర్ వైపు బైకుపై వస్తుండగా అదుపు తప్పి ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సాగర్‌రోడ్డు పక్కనే ఉన్న నీలాద్రి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వృద్ధుడి అదృశ్యం



సోమయ్య (ఫైల్)

చైతన్యపురి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలు.... చైతన్యపురి ఎంసీహెచ్ కాలనీలో నివసించే మట్టిపల్లి సోమయ్య(60) మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు అతని జాడ కోసం రెండురోజులు వెతికారు. తెలిసినవారు, బంధువుల ఇళ్లల్లో వాకబు చేసినా ఆచూకీ లభించకపోవటంతో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

షాపుల ఎదుట చెత్తడబ్బా ఉండాలి

మన్సూరాబాద్: ప్రతి షాపు ఎదుట చెత్త డబ్బాను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో జరిమానా విధిస్తామని జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు హెచ్చరించారు. మన్సూరాబాద్ డివిజన్ సరస్వతినగర్ కాలనీ కమాన్ నుంచి పనామా చౌరస్తా వరకు జాతీయ రహదారి వెంట ఉన్న షాపు యజమానులకు శనివారం అవగాహన కల్పించారు. డబ్బా ఏర్పాటు చేయని యెడల రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు జరిమానా విధించడమే కాకుండా షాపు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ఉప ముఖ్యమంత్రికి బీసీ సంఘం వినతి

సైదాబాద్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్ యాదవ్ కోరారు. ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్‌ను రూ.15 వేల కోట్లకు పెంచాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను రూ.5 వేల నుంచి రూ. 25 వేల వరకు పెంచాలని కోరారు. ఉప ముఖ్యమంత్రిని కలిసినవారిలో సంఘం ప్రతినిధులు శ్రీనివాస్ చారి, మల్లేష్, సాయివర్ధన్, జగదీష్‌గౌడ్‌లు ఉన్నారు.



విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చిన రాజేశ్వర్

వేర్వేరు చోట్ల ఇద్దరు యువతుల అదృశ్యం



గాయత్రి (ఫైల్)



ప్రియ(ఫైల్)

హయత్‌నగర్: డ్యూటీకని ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ఇద్దరు యువతులు అదృశ్యమైన రెండు ఘటనలు హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగాయి. పోలీసుల కథనం ప్రకారం... మునగనూరు మల్లికార్జుననగర్ కాలనీకి చెందిన గుంటి సత్యనారాయణ కూతురు గాయత్రి(23) గచ్చిబౌలిలోని ఓ ప్రయివేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. శుక్రవారం ఉద్యోగానికని చెప్పి ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన గాయత్రి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులను ఆరా తీసినా ఫలితం కనిపించలేదు. ఈ మేరకు ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నగలతో సహా...

తొర్రూర్‌లో నివసించే దీపక్ షా కూతురు ప్రియ(23) చంపాపేట్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఉద్యోగం చేస్తోంది. గత నెల 31న ఉద్యోగానికని చెప్పి ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ప్రియ సాయంత్రానికి కూడా తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. అయితే ఆమె పెళ్లి కోసం దాచి ఉంచిన నగదు, నగలు కూడా కనిపించలేదు. పనిచేసే చోట, బంధువులు స్నేహితుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్రాంతిహిల్స్ అభివృద్ధికి చర్యలు: సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతిహిల్స్ కాలనీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం హిల్స్ కాలనీలో ఆయన పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. పార్కు, లింక్‌రోడ్లను అభివృద్ధి చేయాలని కాలనీ నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చింతల రవికుమార్, కాలనీ అధ్యక్షుడు బద్ధం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, కోశాధికారి వి.మనోహర్, ఆనంద్‌రెడ్డి, రామచందర్‌రావు, నాగేశ్వర్‌రావు, ముస్తాఫా అలీ, గాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



క్రాంతిహిల్స్ కాలనీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమయపాలనతోనే రాణింపు సాధ్యం

మేడి పాపయ్య మాదిగ

మలక్‌పేట: బాధ్యతాయుతమైన సమయ పాలన పాటిస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ రాణిగంజ్ డిపో కంట్రోలర్ బట్టు దాసురావు పదవీ విరమణ కార్యక్రమాన్ని టీజీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారంరాత్రి మలక్‌పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాసురావు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. శేషజీవితాన్ని ప్రజాసేవలో గడపాలని ఆకాంక్షించారు. నాయకులు బట్టు దాసురావు, లక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులిజాల గెల్వయ్య, గుర్రాల శ్రీనివాస్, రుక్కమ్మ, బొల్లం జ్యోతి, కేదాశి మోహన్, గంటా సుదర్శన్, జీడీ నర్సింహ పాల్గొన్నారు.



బట్టు దాసురావు, లక్ష్మీ దంపతులను సన్మానిస్తున్న మేడి పాపయ్య, నాయకులు

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయరూ..

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు చుట్టూ కంచెలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కు ప్రహరిని ఆనుకుని కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీనికి సమీపంలోనే నారాయణ స్కూల్ ఉంది. నిత్యం వందలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాదచారులు ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి హస్తినాపురంలో ఏర్పాటు చేసిన కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీ పార్కు వద్ద కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హస్తినాపురం: కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకాలు వారి కుటుంబాలకు భరోసాను ఇస్తాయని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పి.నరేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ వారు శనివారం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన పోస్టల్ శాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. పోస్టల్ ప్రమాద బీమా యోజన పథకం కింద రూ.755 చెల్లిస్తే 15 లక్షల రూపాయల బీమా కవర్ అవుతుందని, 555 చెల్లిస్తే 10 లక్షల బీమా కవరేజ్ ఉంటుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ డిప్యూటీ సూపరింటెండెంట్ సుధాకర్, పోస్టల్ సిబ్బంది, బీజేపీ నాయకులు బీరం అమరేందర్ రెడ్డి, నల్లబోలు మహేందర్‌రెడ్డి, దెంది అమర్‌నాథ్‌రెడ్డి, పాశం జీవన్‌రెడ్డి, దామోదర్‌రావు, కరాటే రాము, నూతి శ్రీనివాస్, శంకర్, జి.మల్లేశ్‌యాదవ్, కోట్ల శివ తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తున్న రంగారెడ్డి, నరేశ్‌యాదవ్

దళితుల జీవితాల్లో కానరాని మార్పు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారి



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రచారి

నాగోలు: స్వాతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా దళితుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందని, మార్పు ఏమీ కనిపించడంలేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఎల్‌బీనగర్ నియోజకవర్గం సమావేశం నాగోల్‌లోని ఎస్‌ఏ డాంగే భవన్‌లో సురేందర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పామిడి శేఖర్‌రెడ్డి, డీహెచ్‌పీఎస్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడారు. దేశంలో 58 శాతం దళితులకు భూమి లేదని, ఆర్థికంగా, సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్నారని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు దళితులకు చెందకుండా బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బాతరాజు నరసింహ, శ్రీదేవి, కె.సుధాకర్, శివ, ఎనమల్ల శ్రీకాంత్, దేవస్వామి, దిలీప్, ఆదిలక్ష్మి, అంజి, అశోక్, రాఘవేంద్ర, వినోద, సరిత, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ లా కాలేజీలో రక్తదానం

దిల్‌సుఖ్‌నగర్: రక్తదానంతో ఆపన్నుల ప్రాణాలను కాపాడవచ్చని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీదేవి అన్నారు. శనివారం ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలో మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో పుల్వామ ఘటనలో అమరులైన జవానులను స్మరిస్తూ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ గంగుల గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది యోచ్చు సునీల్, విద్యార్థులు అల్లెవు ప్రశాంత్, సాహిత్‌గౌడ్, ముదాసిర్, హాసిని, సరోజ, రక్షిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేసిన శ్రీదేవి

సామాజిక సేవలతో ఆదర్శంగా నిలవాలి

సైదాబాద్: సామాజిక సేవలతో సంస్థలు ఆదర్శంగా నిలవాలని తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ స్వర్ణోత్సవాలు పురస్కరించుకొని సైదాబాద్ లీడ్ ఇండియా స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో మహాసభ ప్రతినిధులు లక్ష్మణ్‌గుప్తా, శివకుమార్ గుప్తా, నేరెళ్ల ప్రసాదరావు, రాజ్యలక్ష్మి, ప్రకాష్ గుప్తా, దయాకర్ గుప్తా, వెంకటేశ్వర్లు, శ్రీరాం గుప్తా, లీడ్ ఇండియా స్కూల్ కరస్పాండెంట్ సత్యప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న అమరవాది

సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో అంజనేయ స్వామి దేవాలయం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి సందర్భంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సుంకరి లక్ష్మి నారాయణ. ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళ విభాగ్ రాష్ట్ర అధ్యక్షురాలు చంద భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి మంజుల, నళిని చీఫ్ అడ్వైజరీ మానిమాల, అర్చన, తులసి, వినోద, హైదవి, జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.